

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం

25 మే 2025 పేజీలు : 08


# కందుకూరు అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



- కందుకూరుకు మరో 10 వాటర్ ప్లాంట్లు
- వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరింత ప్రోత్సాహం అందిస్తాం
- లింగసముద్రం, కరేడులో అమృతధార వాటర్ ప్లాంట్ల ప్రారంభం
- హాజరైన ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

వెనుకబడిన ప్రాంతం కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. లింగసముద్రం మండల కేంద్రంలోని కేఆర్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వీపీఆర్ అమృతధార వాటర్ ప్లాంట్‌ను శనివారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి ఆయన ప్రారంభించారు. ముందుగా పాఠశాల ఆవరణకు చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేకు పాఠశాల విద్యార్థులు కోలాటంతో అపూర్వ పలికారు. అనంతరం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్లాంట్‌ను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. మహిళలకు బిందెలతో నీటిని అందించారు. వాటర్ ప్లాంట్ భవన నిర్మాణ దాత, పాఠశాల పూర్వ విద్యార్థి అంగులూరి నరసింహారావును ఎంపీ వేమిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కందుకూరులో ఇప్పటి వరకు ఒక వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేశామని, ఇప్పుడు మరో రెండు వాటర్ ప్లాంట్లను ప్రారంభించామన్నారు. కందుకూరుకు ప్రాధాన్యతనిస్తూ మరో 10 వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తుని తెలిపారు. -మిగతా 2లో



## పార్టీ కోసం కష్టపడేవారికి
# పదవుల్లో ప్రాధాన్యత





మంత్రి పొంగూరు నారాయణ

నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :

ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి.. పార్టీ కోసం కష్టపడే వారికే పదవుల్లో ప్రాధాన్యత ఇస్తామని మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. మెడికల్ కాలేజీ లోని క్యాంపు కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు, ముఖ్య నేతలతో ఆయన శనివారం సమీక్ష నిర్వహించారు. సిటీ పరిధిలోని ఐదు దేవాలయాల కమిటీ చైర్మన్‌లు, పాలక మండలి సభ్యుల ఎంపికపై కసరత్తు చేశారు. అందరి -మిగతా 2లో

## పోలీసు కుటుంబాల సంక్షేమానికి
# అధిక ప్రాధాన్యత

### జిల్లా ఎస్పీ కృష్ణకాంత్



నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :

పోలీసు పిల్లలకు కార్పొరేట్ కళాశాలలో ఉచిత, రాయితీ అడ్మిషన్స్ కొరకు జిల్లా పోలీస్ కార్యాలయం లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో కళాశాలల యాజమాన్యాలతో శనివారం ఎస్పీ కృష్ణకాంత్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసుల సంక్షేమమే మొదటి ప్రాధాన్యత అని, వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. పదో తరగతిలో ఉత్తీర్ణులైన మొత్తం పోలీసు పిల్లల కొరకు 11 కార్పొరేట్ కళాశాలలో ఉచిత, రాయితీ అడ్మిషన్లపై చర్చించారు. మంచి మార్కులు పొందిన -మిగతా 2లో


వివరాలు 02లో

## నెల్లూరు శివారు ప్రాంతాలు..
# డ్రోన్‌లతో ఎస్పీ పర్యవేక్షణ

నెల్లూరు పట్టణంతోపాటు శివారు ప్రాంతాలను జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ డ్రోన్‌ల సహాయంతో పర్యవేక్షించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు కానీ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కానీ జరగనీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

– నెల్లూరు అర్బన్/ క్రైం, మేజర్‌న్యూస్ :

# నెల్లూరు శివారు ప్రాంతాలు.. డ్రోన్‌లతో ఎస్పీ పర్యవేక్షణ





**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు టౌన్ శివారు ప్రాంతాల్లో నేరాలకు అడ్డుకట్ట వేయుటకు రామకోటయ్య నగర్, డైకాస్ రోడ్డు, కొత్తూరు, పద్మావతి సెంటర్, పొదలకూరు రోడ్డు, చంద్రబాబు నగర్, వైయస్సార్ నగర్, కార్మిక నగర్, నక్కలగుంట, బుజ బుజ నెల్లూరు, తదితర శివారు నిర్మానుష్యమైన ప్రదేశాలలో శనివారం డ్రోన్ ద్వారా జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాంకేతికతతో అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, నేరాల నియంత్రించుటకు వినూత్న చర్యలు తీసుకుంటున్నట్లు, డ్రోన్ నిఘా ద్వారా అసాంఘిక కార్యకలాపాలకు అరికడుతూ, అల్లరిమూకలను జల్లెడ పడుతున్నట్లు ఆయన తెలియజేశారు. అదేవిధంగా ఓపెన్ డ్రింకింగ్‌పై ఉక్కుపాదం మోపుతూ 15 కేసులు నమోదు చేయడం జరిగిందని, నేర నియంత్రణే లక్ష్యంగా క్రైం ప్రోన్ ఏరియాలపై డ్రోన్ కెమెరాలతో నిరంతరం నిఘా ఉంటుందని తెలిపారు. ఓవర్ స్పీడ్, సెల్ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌లను గుర్తించి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. గ్యాంబ్లింగ్, బహిరంగంగా మద్యాదారు సేవించడం, గంజాయి వినియోగించడం, పేకాట నిర్వహణ, ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ప్రాంతాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు, నేరాలు జరగకుండా చర్యలు చేపట్టామని, నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న నిషితమైన ప్రదేశాలైన పాడుపడిపోయిన బంగ్లాలు, తోటలు, పార్కులు, నదీ తీరాలను ముందుగా గుర్తించి ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి నిఘా ఏర్పాటు చేశామన్నారు. కావున ఎవరైనా చట్ట వ్యతిరేక, క్రిమినల్ చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

## పార్టీ కోసం కష్టపడేవారికి
# పదవుల్లో ప్రాధాన్యత



(మొదటి పేజీ తరువాయి)

అభిప్రాయాలను తీసుకొని.. పారదర్శకంగా పదవుల్లో ప్రాధాన్యత ఇస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అన్ని కులాలు తనకు సమానమేనని వ్యాఖ్యానించిన మంత్రి నారాయణ.. పదవుల కేటాయింపుల్లో మహిళలకు సముచిత స్థానం కల్పిస్తానన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తప్పకుండా మంచి పదవులే వస్తాయని భరోసా ఇచ్చారు. పదవులు వచ్చిన వారు దాన్ని అలంకారప్రాయంగా కాకుండా బాధ్యతగా స్వీకరించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ సమీక్షలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పీటీసీ విజేతారెడ్డి, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, నగర అధ్యక్షులు మామిడాల మధు, టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో ప్రజాసేవ చేస్తున్న వీపీఆర్ దంపతులు



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** రాజకీయాలకు అతీతంగా సొంత నిధులతో ప్రజాసేవ చేయడం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలకే సాధ్యమని బుచ్చిరెడ్డిపాళెం మున్సిపల్ ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మురళి పేర్కొన్నారు. బుచ్చి మండలం మునలపూడి గ్రామంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలతో కలిసి వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ పాల్గొన్నారు. అధికారులతో పాటు బుచ్చి టిడిపి నాయకులు, కౌన్సిలర్లు సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

## చిట్టా బంగార్రెడ్డి మృతికి నివాళులు అర్పించిన ఎంపీ, ఎమ్మెల్యే

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఉలవపాడు మండలం కరేడుకు చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు చిట్టా బంగార్రెడ్డి మృతికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. శనివారం వారి ఇంటికి వెళ్లిన నేతలు.. చిత్తా బంగార్రెడ్డి మృతదేహానికి పూలమాలు వేసే నివాళులు అర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. భగవంతుడు ఆ కుటుంబానికి మనోధైర్యం ప్రసాదించాలని, బంగార్రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరారు.



## పోలీసు కుటుంబాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత



(మొదటి పేజీ తరువాయి)

పోలీసు పిల్లలు, తల్లిదండ్రులను అభినందించి, అందరికీ పారదర్శకంగా సీట్లు కేటాయించేలా ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా పోలీసు పిల్లలకు వీలైనంతవరకు ఉచిత అడ్మిషన్స్ అందించాలని తెలిపి, కళాశాలల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కళాశాల యాజమాన్యాలతో మాట్లాడుతూ.. కళాశాలలో పిల్లలకు పోలీస్, అధ్యాపకుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఈవ్ టీజింగ్ వంటివి నిర్మూలించాలని, అన్ని కళాశాలలో స్థానిక అధికారులు టోల్ ఫ్రీ నెంబర్లను ఏర్పాటు చేయాలని, కళాశాలలో విద్యార్థులు వారి పరిస్థితులను కనుగొని వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సిహెచ్ సౌజన్య, ఎస్బీ సీఐ-1 వెంకటేశ్వరరావు, వెల్ఫేర్ ఆర్ఐ రాజారావ్, జిల్లా పోలీసు అసోసియేషన్ ప్రెసిడెంట్ మద్దిపాటి ప్రసాద్, అసోసియేషన్ సభ్యులు, కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# కందుకూరు అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి)



అవి వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ వల్ల అటు విద్యార్థులతో పాటు గ్రామస్తులకు కూడా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. దాదాపు 2 వేల మందికి మేలు జరుగుతుందని వివరించారు. లింగసముద్రం మండలం తమకు మంచి మెజార్టీ ఇచ్చి గెలిపించిందని, ఈ ప్రాంత అభివృద్ధికి తప్పకుండా కట్టుబడి ఉన్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. త్వరలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేయనున్నారని వివరించారు. ఆర్థిక ఇబ్బందులున్నా వాటిని తట్టుకొని సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. పాత, కొత్త నాయకులం దరూ కలిసి సమన్వయంతో ముందుకు సాగాలని, ఏమైనా చిన్న సమస్యలుంటే పరిష్కరించుకొని 2029 ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలన్నారు.

ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. మెట్ట ప్రాంతమైన కందుకూరుకు వీపీఆర్ అమృతధార వాటర్ ప్లాంట్లను కేటాయించిన ఎంపీ వేమిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వాటర్ ప్లాంట్ ద్వారా దాదాపు 2 వేల మందికి ప్రయోజనం ఉంటుందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. యువ నాయ కుడు నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం ముందుకు సాగుతోందని, పాఠశాల విద్య సమూలంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రస్తావించిన పలు సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఉలవపాడు మండలం కరేడులో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ప్రత్యేక పూజల అనంతరం స్విచ్ ఆన్ చేసి స్థానికులకు బిందెలతో నీటిని అందించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, జనసేన నాయకులు గుడిహరి రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరిగొండ శ్రీనివాసులురెడ్డి సతీమణికి కొండ్రెడ్డి శ్రద్ధాంజలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని హరినాధపురంలో నివాసం ఉంటున్న వరిగొండ శ్రీనివాసులురెడ్డి సతీమణి శనివారం కాలం చేసిన నేపథ్యంలో నెల్లూరు విజయ డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఆమె పార్థీవదేహాన్ని సందర్శించి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. శ్రీనివాసులురెడ్డి సతీమణి పార్థీవదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించిన వారిలో గునపాటి రమేష్ రెడ్డి, స్వర్ణ వెంకయ్య, సిహెచ్ హరిబాబు యాదవ్ తదితరులు ఉన్నారు.

# తుమ్మల, సుంకరలకు ఘనసన్మానాలు





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడుగా తుమ్మల చంద్రారెడ్డి, ఆత్మకూరు మండల టిడిపి అధ్యక్షుడుగా సుంకర పెంచలచౌదరిలు ఎంపికకావడంపట్ల ఆపార్టీ శ్రేణులు పట్టణంలో బాణాసంచాకాల్చి స్వీట్లు పంచి పెట్టి సంబరాలను జరుపుకున్నారు. ఆయన అభిమానులు, పార్టీనాయకులు, కార్య కర్తలు పలువురు స్థానిక బిఎస్ఆర్‌సెంటర్‌లో పెద్దఎత్తున బాణాసంచాకాల్చి తమ సంతోషాన్ని వెల్లడించారు. పలువురు నాయకులు, అభిమా నులు చంద్రారెడ్డి, పెంచలచౌదరిలను స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో శాలువాలు, పూల మాలలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి అబినందనలు తెలిపారు.

మున్సిపాలిటీలోని అన్నివార్డులకు చెందిన నాయకులు, కార్యకర్తలు, మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పలు వురు వారు ఎంపికకావడం పట్ల సంతోషం వ్యక్తం చేసి వారిని ఘనంగా సన్మానించి అభినం దించారు. రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆశీస్సులతో వారు ఎంపిక కావడం సంతోషదాయకమంటూ వారంతా మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

## కడపలో మహానాడుకు తరలిరావాలి : తుమ్మల



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కడపలో ఈనెల 27, 28, 29 తేదీల్లో జరుగనున్న తెలుగుదేశం మహానాడు కార్యక్రమంకు ఆత్మకూరు నియోజకవర్గంనుండి తెలుగుదేశం శ్రేణులంతా విరివిగా తరలిరావాలని పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి కోరారు. ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్‌బాబుల సారథ్యంలో జరుగుతున్న ఈ మహానాడుకు రాష్ట్ర దేవాదాయశాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి సారథ్యంలో ఆత్మకూరులో నియోజకవర్గస్థాయిలో టీడీపీ కుటుంబ సభ్యులంతా అధికంగా తరలిరావాలని ఆయన కోరారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు, చేజర్ల, సంగం, ఏఎస్‌పేట, అనంతసాగరం, మర్రిపాడు మండలాలకు చెందిన తెలుగుదేశంకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ, బూత్, క్లస్టర్, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కడప మహానాడు కార్యక్రమానికి తరలిరావాలని, అందరూ తమ పార్టీ సభ్యత్వకార్డులు తీసుకొని పసుపుచొక్కాలు ధరించి రావాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చంద్రారెడ్డి కోరారు.

## ముత్తుకూరు పంచాయతీ ఇన్‌చార్జ్‌గా హేమంత్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు గ్రామపంచాయతీ ఇన్ చార్జ్ అధికారిగా మండల విస్తరణ అధికారి హేమంత్‌ను నియమించినట్లు ఎంపీడీవో నాగమణి శనివారం తెలియ జేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో నందు విలేకరులతో మాట్లాడారు. వచ్చే నెల రెండో తేదీ వరకు పంచాయతీ కార్యదర్శి జగదీష్ సెలవు పెట్టినట్లు పేర్కొన్నారు. అప్పటివరకు ఇన్చార్జి హెూదాలో ఈఓపీఆర్‌డి పంచాయతీ అభివృద్ధి పనులు పరిపాలన అంశాల పైన పనిచేస్తారని ఎంపీడీవో తెలిపారు. పంచాయతి పాలకవర్గంతో పాటు ప్రజలుసహకారం అందించాలన్నారు.

## ఏపీఎం బాధ్యతల స్వీకరణ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక వెలుగు కార్యాలయ ఇన్చార్జి ఏపీఎంగా కృష్ణారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఏపీఎం ఖాజారంతుల్లాను డీఆర్ డీఏ జిల్లా కార్యాలయానికి బదిలీ చేయగా కావలి ఏపీఎంగా పని చేస్తున్న కృష్ణారావును ఉదయగిరికి బదిలీ చేయడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు.

## డిపో మేనేజర్‌కు పదోన్నతి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ఆర్టీసీ డిపోలో మేనేజర్‌గా పని చేస్తున్న ఎం.శ్రీనివాసరావుకు ప్రజా రవాణా సంస్థ అధికారిగా (రీజనల్ మేనేజర్) పదోన్నతి కల్పిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన బాపట్ల ఆర్ఎంగా నియమించబడ్డారు.

## ముగిసిన సీతారాముల ఉత్సవాలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఆర్లపడియ గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న సీతారాముల ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. చిన్నాపెద్దా తేడాలేకుండా ఆనందోత్సవాల నడుమ వసంతోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం స్వామివారిని గ్రామోత్సవంగా పారువేటకు తరలించి ఉత్సవాలకు ముగింపు పలికారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఇంటింటాసరుకుల పంపిణీ వాహనాలకు మంగళం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం సరఫరాచేస్తున్న నిత్యావసరాలసరుకుల పంపిణీ భ్రుత్వానికి భారంగా, ప్రజలకు పంపిణీ లక్ష్యవిరుద్ధంగా సాగుతున్న వాహనాలకు ప్రభుత్వం మంగళం పాడింది. అటు డీలర్లు, ఇటు వాహనాలు అదనపు భారంగా ఉండడం, ఇంటింటికి సరుకుల పంపిణీ కూడళ్ళకే పరిమితం కావడంతో అటు డీలర్లు, ఇటు ప్రజలు ఆవేదన చెందుతుండేవారు. గత ప్రభుత్వ నిర్వాకంతో ప్రభుత్వానికి వాహనాల వ్యయం, నిర్వహణ అదనపు భారంగా ఉండగా ప్రజలకు మాత్రం వారు చెప్పినతరహాల్లో ఇంటింటా పంపిణీ చేసే పరిస్థితి లేకుండా కూడళ్ళకే, కొద్దిపాటి సమయాలకే పరిమిత మెన విషయం విధితమే. తాజాగా ఈ వాహనాల విధానాన్ని రద్దుచేశారు. గతంలో రేషన్‌షాపుల డీలర్లు వినియోగదారులకు సరుకులను పంపిణీ చేస్తుండేవారు. వారికి ప్రభుత్వం ఒక కెజి బియ్యానికి ఒకరూపాయి కమీషన్‌గా ఇస్తుండేవారు. ఆ షాపులను అన్నిసరుకులు లభించే సూపర్‌బజార్లుగా మారుస్తామని గత తెలుగు దేశం ప్రభుత్వం చెబుతుండేది. కానీ బియ్యం, చక్కెర, గోధుమలకే పరిమితమై ఉంటూ కందిపప్పు కూడా ఇవ్వసాగారు. అప్పట్లో డీలర్లసంఘం ఆధ్వర్యంలో తామంతా డీలర్‌షిప్‌నే నమ్ముకొని జీవనం సాగిస్తున్నా మని, తమకు నెలసరి గౌరవవేతనం ఇవ్వాలని, లేదా కమీషన్‌ను పెంచి గిట్టుబాటుగా ఉండేలా చూడాలని కోరుతూ పలుదపాలు ఆందోళనలకుకూడా దిగారు. కానీ అప్పట్లో ఆ కోర్కెలు నెరవేరలేదు. కాగా వైసిపి ప్రభుత్వం వచ్చాక రేషన్ సరుకులను వాలెంటీర్లద్వారా ఇంటింటికి సరఫరాచేసి ప్రజలకు సౌకర్యవంతంగా నిర్వహిస్తామని ప్రకటించడం, ఈమేరకు వాహనాలను సిద్ధం చేసి పలువురికి అప్పగించి వారికి 21వేల నెలసరి వేతనంగా చెల్లించేలా అందులో 3వేలరూపాయలు వాహనానికి చెల్లించేలా నిర్ణయించడం తెల్సిందే. అయితే డీలర్లు తమను తొలగిస్తారేమో, తాము ఉపాధి కోల్పోతామని ఆందోళనకు దిగారు. దాంతో వారిని కూడా కొనసాగించారు. డీలర్లు వాహనాలవారికి సరుకులు సరఫరాచేస్తే వారు వినియోగదారులకు వాహనాలద్వారా తీసుకెళ్ళి పంపిణీ చేస్తుంటారు. ఈపరిణామక్రమంలో అటు డీలర్లు కొనసాగుతూ కమీషన్ తీసుకుంటుండగా వాహనాలవారికి 21వేల వంతున చెల్లిస్తుండడంతో లక్ష్యం నెరవేరకున్నా ప్రభుత్వానికి అదనపు భారమైంది. గత నాలుగేళ్ళుగా ఆ వాహనాలవారు ఆయాప్రాంతాల్లో ఒక కూడలివద్ద నిలపడం, అక్కడికి వినియోగదారులు వచ్చి సరుకులు తీసుకోవడం జరుగుతోంది. ఆవాహనాలవారు నిర్ణీత రోజులు, సమయాలు అనేది సక్రమంగా పాటించనం దున పలువురు తీవ్ర అసౌకర్యానికి గురకావడం, అనేకమందికి సరుకులు అందకపోవడం జరుగుతుం డేది. తరచూ జనాలనుండి ఆందోళనలు కన్పిస్తుండేవి. అదీగాక కొంతకాలంగా కేవలం ఈషాపులద్వారా బియ్యం మాత్రమే సరఫరాజరుగుతుండేది. డీలర్లు తమ కు కెజికి ఒకరూపాయి ఇవ్వడం వలన తమ సంసారాల పోషణ కష్టతరంగా ఉందంటుండేవారు. జనాలేమో తమకు అన్ని సరుకులు ఇవ్వడం లేదని, ఇళ్ళవద్దకు చేర్చడం లేదని, క్రమంతప్పకుండా సరఫరా జరుగడం లేదని వాపోతుండేవారు. వాహనాల ఆపరేటర్లే కొన్నిచోట్ల వినియోగదారుల బియ్యాన్ని తక్కువధరకు కొనుగోలు చేసి అధికధరలకు విక్రయించుకుంటేం దేవారిని కూడా అక్కడక్కడా విన్పిస్తుండేది. ఈవ్యవస్థ ఇలా కొనసాగుతుండగా ఖాళీ అయిన డీలర్లస్థానే




నోటిఫికేషన్ ఇచ్చి నియామకాలు చేయకపోవడం, వాహనాలు నిలిచిపోయిన చోట వెంటనే ప్రత్యామ్నా యంగా వాహనాలను ఏర్పాటు చేయకపోవడంతో నిత్యావసర సరుకుల వ్యవస్థ నీరుగారిందని సర్వత్రా వ్యాఖ్యానిస్తున్నారు. ఆత్మకూరు ప్రాంతంలో పరిశీలిస్తే ఆత్మకూరు మండలంలో 37 రేషన్ షాపులు ఉండగా 18612 రేషన్ కార్డులుండగా 13వాహనాలకుగాను 3 నిలిచిపోయాయి. ఏఎస్‌పేట మండలంలో 26షాపుల కుగాను 10591 కార్డులుండగా 7వాహనాలకు గాను ఒక్కటి నిలిచిపోయింది. అనంతసాగరం మండలంలో 37షాపులకు గాను 13627 కార్డులుండగా 8వాహనా లకు గాను నాలుగు నిలిచిపోయాయి. ఆత్మకూరు మండలానికి 235మెట్రిక్ టన్నులు, అనంతసాగరం మండలానికి 169మెట్రిక్ టన్నులు, ఏఎస్‌పేట మండ లానికి 130మెట్రిక్ టన్నుల బియ్యం ఆత్మకూరు గోడౌన్ల నుండి ప్రతినెలా సరఫరా చేస్తుంటారు. ఈ 3మండ లాల్లో దాదాపు 20డీలర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెబుతున్నారు. ఈపరిస్థితిని నేటి ప్రభుత్వం పరిశీలించి వాహనాలను పూర్తిగా ఏర్పాటు చేయడమా, వాటిని తొలగించి డీలర్లనే సరుకులు పంపిణీకి వినియోగిం చేలా వారికి గౌరవవేతనం లేదా కమీషన్ పెంచడం ద్వారా గతంలోలాగా పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అవసరమైన ఇతర సరుకులను కూడా రేషన్‌షాపులద్వారా సబ్జిడితో అందించేలా చర్యలు తీసుకోవాలని సర్వత్రా కోరుతండగా వాహనాల సరఫరాను రద్దు చేశారు. ఇక ఎలాంటి మార్పులకు శ్రీకారం చుట్టి ప్రజలకు సౌకర్యవంతంగా చేస్తారో చూడాల్సి ఉంది.

# మహానాడు వెళ్లేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్ష





**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఈనెల 27, 28, 29 తేదీలలో కడప జిల్లాలో జరుగునున్న మహానాడు కార్యక్రమానికి ఉదయగిరి నియోజక వర్గం నుండి వెళ్లేందుకు నాయకులు కార్యకర్తలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశంపై శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పర్యవేక్షణగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజక వర్గం నుండి ఏ మండలం నుండి ఎంతమంది వస్తున్నారో ఎవరెవరు వస్తున్నారు. జాగ్రత్తగా జాబితా తయారు చేసుకుని ఆ జాబితాను నియోజకవర్గ బాధ్యునికి అందజేయాలన్నారు. ఇక్కడ నుండి బయలుదేరి సమయంలో వారి యొక్క పేర్లను నమోదు చేసుకొని పేర్ల వారీగా బస్సుల్లో ఎక్కించుకోవాలన్నారు. అక్కడికి వెళ్లిన తర్వాత ఎలా ఉండాలి ఎక్కడ ఉండాలనేటువంటి విషయాలన్నీ కూడా తెలుసుకోవాల్సి ఉందన్నారు. అదేవిధంగా తిరుగు ప్రయాణంలో ఏ మండలం నుండి వచ్చిన వారు ఆ మండలంలో ఉండి వచ్చిన వాహనంలోకి వెళ్లాల్సి ఉంటుందన్నారు. ఏ ఒక్కరు కూడా తప్పిపోకుండా అందరూ ఒకే చోట ఉండి రావాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కంభం విజయరామిరెడ్డి, ఎం.చిరంజీవిరెడ్డి, ఎల్‌సి రమణారెడ్డి, మన్నేటి వెంకటరెడ్డి, చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, 8 మండలాల కన్వీనర్లు సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన డ్రైన్ కాలువల పూడికతీత పనులు

**- కమిషనర్ వై.ఓ నందన్**




**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో యుద్ధ ప్రాతిపదికన డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ తొలగింపు పనులను చేపడుతున్నట్లు కమిషనర్ వై.ఓ నందన్ తెలియజేశారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా శనివారం స్థానిక ట్రంకు రోడ్డు కోమల విలాస్ పరిసర ప్రాంతాలలో గ్యాంగ్ వర్క్ ద్వారా జరుగుతున్న డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను కమిషనర్ పర్యవేక్షించారు. డ్రైను కాలువలో మురుగు నీటి ప్రవాహానికి అడ్డంకిగా శాశ్వత నిర్మాణాలను చేపట్టిన సమీపంలోని ఒక స్వీట్ షాపునకు 50వేల రూపాయల జరిమానాను కమిషనర్ విధించారు. గ్యాంగ్ వర్క్ పూర్తయ్యేంత వరకు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని సంబంధిత ట్రాఫిక్ పోలీసు విభాగానికి కమిషనర్ సూచనలు జారీ చేశారు. భగత్ సింగ్ కాలనీ ప్రాంతంలో పర్యటించారు. పెన్నానది రిటైనింగ్ వాల్ ఆనుకొని నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను కమిషనర్ గుర్తించి వాటిని తొలగించాల్సిందిగా టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలోని అన్న క్యాంటీన్ కమిషనర్ సందర్శించి ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. టోకెన్ విధానం ద్వారా మాత్రమే ప్రజలకు ఆహారాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. రీ సర్వే ద్వారా నగర వ్యాప్తంగా అన్ని భవనాలకు కొలతలు వేసి, అసెస్మెంట్ డిమాండ్లను నిర్దేశించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు, సచివాలయ వార్డు అడ్మిన్ కార్యదర్శులు పరిశీలించాలని, సవరించిన పన్నుల సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం, ఇంజనీరింగ్ విభాగం, రెవెన్యూ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వీధి బాలలను సంరక్షించాలనే అంశంపై సదస్సు



**కావలి, మేజర్‌న్యూస్ :** హైకోర్టు ఆదేశాల మేరకు సీనియర్ సివిల్ జడ్జి గీత వాణి సూచనలు మేరకు శనివారం కావల్ టౌన్ ముసునూరులోని గిరిజన కాలనీలో వీధి బాలల సంరక్షణ అనే అంశంపై న్యాయ విజ్ఞాన సదస్సును న్యాయవాది సాయిప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం బాల్య వివాహాలు వాటి పరిమాణాలు నిరక్షరాస్యత, వెట్టి చాకిరి నిర్మూలన చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, కార్మికులకు ప్రభుత్వం కల్పిస్తున్న చట్టాలు పై వారికి అవగాహన కల్పించారు. పిల్లలను బాగా చదివించి ఉన్నత శిఖరాలుకు పంపించాలని లీగల్ మెంబర్ న్యాయవాది ఐ.సాయిప్రసాద్, సభ్యులు మాలకొండ రెడ్డి తెలిపారు. వేసవిలో పిల్లలు తిరగరాదని నీటి గుంటల వద్దకు పోకూడదని చెరువుల దగ్గర ఎత్తుకు వెళ్ళకూడదని తగిన జాగ్రత్తలు తీసుకొని మంచి నీరు ఎక్కువగా త్రాగి ఆరోగ్యం కాపాడుకోవాలని వాళ్ళ తల్లిదండ్రులు బిడ్డల మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

## ముందస్తు రుణ ప్రణాళికపై సమీక్ష

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక స్త్రీశక్తి భవనంలో పొదుపు సభ్యులకు ముందస్తు రుణ ప్రణాళికపై ఏపీఎంలు, సీసీలకు బ్యాంకు లింకేజీ డీపీఎం శ్రీనివాసులు, జిల్లా యాంకర్ పర్సన్ భానుప్రసాద్‌లు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యుల జీవనోపాదులు పెంపుకు ప్రభుత్వం మ సందస్తు రుణ ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. సభ్యులు ఆర్థిక, వ్యాపార, గృహాఅవసరాల నిమిత్తం బ్యాంకు వెళ్లకుండా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే నేరుగా వారి ఖాతాలకు నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. మంజూరు చేసే రుణంలో సభ్యులు 30శాతం గృహాసరాలకు, 70శాతం వ్యాపారానికి వినియోగించుకోవచ్చన్నారు. ఉదయగిరి మండలంలో 886 గ్రూపులకు సంబంధించి ముందస్తు రుణాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీతారామపురం, ఉదయగిరి, దుత్తలూరు, వరికుంటపాడు మండలాల ఏపీఎంలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

**ఆరోగ్యశ్రీలో రోగి రిపోర్టులు చూపించక పోతే..**

## ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలి

● **బీజేపి జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్**



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ఆరోగ్యశ్రీ పథకంలో ఆపరేషన్ చేయిం చుకున్న రోగులకు, వారి వైద్య రిపోర్టులను చూసే హక్కు ఉన్నదని బీజేపి జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ తెలిపారు. కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు ఈ హక్కును విస్మరించి, రోగుల చేతికి వారి రికార్డులు ఇవ్వడం లేదని, కనీసం చూసేదానికి కూడా నిరాకరిస్తున్నారని, ఆరోపించారు. అలాంటి ఆసుపత్రులపై ప్రభుత్వం కఠినంగా స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. 'వైద్య సేవలలో పారదర్శకత అవసరం. రోగి తన ఆరోగ్య వివరాలను తెలుసుకునే హక్కును నిరాకరించడం అనేది ప్రాథమిక మానవ హక్కుల ఉల్లంఘన' అని పేర్కొన్నారు. అసలు ఆరోగ్యశ్రీ వంటి ప్రజా పథకాల ఉద్దేశం, సామాన్యులకు నాణ్యమైన వైద్యం అందించడమే నని, దీన్ని ఆసుపత్రులు లాభాపేక్షతో అనుసరించడం మానవతా విలువలకు విరుద్ధమని ప్రవీణ్‌కుమార్ తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఆసుపత్రుల్లో ఇలాంటి అక్రమాలు జరగాకుండా ఉండేలా, ప్రభుత్వ యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకుని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## యువ ఇంజనీర్లకు ఎల్‌టీపీలుగా అవకాశం




**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో ప్రణాళికాబద్ధమైన భవనాల నిర్మాణాలను రూపొందించేందుకు అర్హులైన యువ సివిల్ ఇంజనీర్లను లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్ (ఎల్‌టీపీ)గా శిక్షణ అందించనున్నామని కమిషనర్ వైఓ నందన్ తెలియజేశారు. రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ సూచనల మేరకు కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమావేశాన్ని కమిషనర్ శనివారం నిర్వహించారు. సివిల్ ఇంజనీర్ పట్టభద్రులను నగర నిర్మాణంలో భాగస్వామ్యం చేస్తూ ఎల్‌టీపీలుగా పూర్తిస్థాయిలో తీర్చిదిద్దనున్నామని తెలిపారు. ఎల్‌టీపీలుగా శిక్షణ పొందిన అనంతరం నగరపాలక సంస్థ పరిధిలోని నూతన భవనాల నిర్మాణానికి అవసరమైన ప్లాను, అనుమతులు తదితర పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన వివిధ అంశాలలో వారి సేవలను వినియోగించనున్నామని, ఎల్‌టీపీల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి ప్రజలందరికీ అందుబాటులో ఉంచుతామని కమిషనర్ తెలియజేశారు.

## తాగునీటి సమస్య రాకుండా.. పట్టణంలో బోర్లు



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** వేసవిలో తాగునీటి సమస్యలు నివారణకు పట్టణ పరిధిలో బోర్ వెల్స్ వేయిస్తున్నట్టు ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి తెలిపారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణం 13వ వార్డులోని గాంధీనగర్ ప్రాంతంలో కమీషనర్ బాలకృష్ణ తో కలిసి ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి బోర్‌వెల్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ శివకుమార్ రెడ్డి, కౌన్సిలర్లు పుట్ట లక్ష్మీకాంతమ్మ, బెలూం మల్లారెడ్డి, చీర్ల ప్రసాద్, ఏఈ వెంకటేష్, 16వ వార్డ్ ఇన్‌చార్జ్ దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# కడపలో జరిగే మహానాడుపై మంత్రులు సమీక్ష..

## రికార్డు స్థాయిలో అభిమానులు తరలి వస్తారని వెల్లడి



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** కడపలో ఈనెల 27 నుంచి జరిగే మహానాడుకు జిల్లా నుంచి భారీ స్థాయిలో కార్యకర్తలు వస్తున్నారని.. అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పక్కాగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ వెల్లడించారు. శనివారం మంత్రి నారాయణ నివాసంలో ఆనం రామ నారాయణరెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలను వారిద్దరు చర్చించుకున్నారు. రాష్ట్ర మహానాడుకు జిల్లా నుంచి 50వేల మంది తరలి వస్తారని అంచనా వేశారు. అందుకు సంబంధించిన రవాణా సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. అవసరమైన మేరకు ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు వాహనాలను సైతం అద్దెకు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. మహానాడుకు వచ్చే నేతలు కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ప్రణాళిక రూపొందించాలని నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా మహానాడు నిర్వహిస్తున్నారని.. కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అందరి మీద ఉందన్నారు. ఈ సమావేశంలో నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, సోమశిల ప్రాజెక్టు చైర్మన్ కేశవ చౌదరి, టీడీపీ నేత బ్రహ్మారెడ్డిలు పాల్గొన్నారు.

# పాఠశాలల పునఃప్రారంభం రోజే విద్యార్థిమిత్ర కిట్ల పంపిణీ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పాఠశాలల పునఃప్రారంభించిన రోజే ప్రతి విద్యార్థికి రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేస్తామని సర్వశిక్షా అభియాన్ జిల్లా కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి (సీఎంవో) కె.పెంచలయ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పాఠ్య పుస్తకాల స్టాక్ పాయింట్ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాకు 1,61,959 బ్యాగులు రావాల్సి ఉండగా 80,000, 7,70,888 పాఠ్యపుస్తకాలు రావాల్సి ఉండగా 6,61,683 వచ్చాయ ఉన్నారు. అలాగే 1,15,548 బెల్టులు 8,74,740 నోట్ పుస్తకాలు, 13,375 అక్స్ఫర్డు డిక్షనరీలు పూర్తిగా వచ్చాయన్నారు. విద్యార్థిమిత్ర కిట్లలో భాగంగా ఇక బూట్లు, యూనిఫాంలు రావాల్సి ఉందన్నారు. అవి కూడా ఈనెల 30వ తేదీలోపు వస్తాయని, రాగానే ఆయా మండలాలకు పంపిణీ చేస్తామన్నారు. ఇప్పటికే విద్యార్థి మిత్ర కిట్లలో 87శాతం కిట్లు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్ఎంటీలు ఇనయితుల్లా, భోగ్యం శ్రీనివాసులు, మౌలాద్రి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో అభివృద్ధి పనులకు శ్రీకారం : చైర్ పర్సన్



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డి పాళెం నగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశాల ప్రశాంతంగా జరిగాయి. అజెండాలో వివిధ అభివృద్ధి, అత్యవసర పనులకు సంబంధించి పాలనా అనుమతుల ప్రతిపాదనలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. కోటి రూపాయల నుడా నిధులతో చేపడుతున్న రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి బుచ్చిరెడ్డి పాళెం అభివృద్ధికి సహాయ సహకారలు అందుస్తున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలకు ధన్యవాదాలు తెలియజేశారు. పట్టణ పరిధిలో రోడ్లు, డ్రైన్లు తదితర 34 అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. బుచ్చి పట్టణ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశలలో పట్టణ కమీషనర్ బాలకృష్ణ, వైస్ ఛైర్మెన్లు యారటపల్లి శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్‌లతోపాటు అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన కౌన్సిలర్లు, కో అప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



### సర్పంచ్ గండూరి మంజుల సహకారంతో..

# చేతి పంపుకు మరమ్మత్తులు

**బోగోలు, మేజర్‌న్యూస్ :** ఇటీవల సూర్య దినపత్రికలో చేతిపంపు బోరుకు మరమ్మత్తుల నిర్వహించండి అనే కథనానికి స్పందించారు. బోగోలు మండలం విశ్వనాథరావు పేట పంచాయతీ పరిధిలో కొత్తూరు గ్రామం స్మశాన వాటికలో గతకొంత కాలంగా మరమ్మతులకు గురైన చేతి పంపు బోరు ను విశ్వనాథరావు పేట పంచాయతీ సర్పంచ్ గండూరి మంజుల సహకారంతో పంచాయతీ సిబ్బంది శనివారం మరమత్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్ ధన్యవాదాలు తెలియజేశారు.

# అనుమతి లేకుండా నిర్మిస్తున్న భవనాన్ని గుర్తించిన కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా శనివారం స్థానిక ఎన్టీఆర్ నగర్ రాయపాలెం హరిజనవాడ పరిసర ప్రాంతాలలో పర్యటించారు. రోడ్డు ను ఆక్రమిస్తూ, నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఒక భవనాన్ని గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు. స్థానిక ఆత్మకూరు బస్టాండ్ సమీపంలోని తృప్తి క్యాంటీన్‌ను కమిషనర్ సందర్శించి ఆహార నాణ్యతను పరిశీలించారు. క్యాంటీన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పారిశుధ్య నిర్వహణ పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని నిర్వాహకులను ఆదేశించారు. క్యాంటీన్ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి ఆటోలు, ఇతర వాహనాలు మార్గానికి అడ్డంగా పార్కింగ్ చేయకుండా పర్యవేక్షించాలని నిర్వాహకులను కమిషనర్ ఆదేశించారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన

# మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం రుద్రకోట పంచాయతీ వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీనివాసరెడ్డి కుమార్తె వివాహానికి మాజీ ఎమ్మెల్యేను కుటుంబ సమేతంగా ఆహ్వానించారు. సమయానికి రాలేని సందర్భంగా, శనివారం వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొద్దిసేపు కావలి రాజకీయ గురించి చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** కోవూరు నియోజకవర్గ ఇందుకూరుపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో నాగేంద్రబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, ప్రతిరోజూ యోగా అభ్యాసం చేయడం ద్వారా అనేక ఆరోగ్య సంబంధిత సమస్యలను నివారించవచ్చని తెలిపారు. యోగా శరీరానికి, మానసికంగా, ఇంకా ఆధ్యాత్మికంగా కూడా అనేక లాభాలను అందిస్తుందని, ఈ పద్ధతిని అన్ని వయస్సుల వ్యక్తులు ఆచరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పెంచల శ్యామ్, ఏపీఓ ప్రకాష్, ఎంఈఓ సునీల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలలో ఆరోగ్యపరమైన అవగాహనను పెంపొందించేందుకు వివిధ యోగా ఆసనాలు ప్రదర్శించారు.

### నారాయణ స్కూళ్ల అద్భుత విజయాలు

# ధనలక్ష్మీపురం రెసిడెన్షియల్ క్యాంపస్‌లకు గర్వకారణం

**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** 2025 మార్చిలో నిర్వహించిన పదో తరగతి (ఎస్ఎస్‌సీ) వార్షిక పరీక్షల ఫలితాల్లో నారాయణ రెసిడెన్షియల్ గర్ల్స్ హాస్టల్, బాయ్స్ హాస్టల్, సిఓఎస్ హాస్టల్‌లు అసాధారణ విజయాలను సాధించి, విద్యా ప్రమాణాల్లో తమ విశిష్టతను మరోసారి నిరూపించుకున్నాయి. రాష్ట్ర స్థాయిలో ఊహ ప్రీతి 599/600 మార్కులతో రెండవ ర్యాంకు సాధించగా.. ముగ్గురు విద్యార్థులు 595కి పైగా మార్కులు సాధించగా, 21మంది విద్యార్థులు 590కి పైగా మార్కులు సాధించారు. అంతేకాకుండా 93మంది విద్యార్థులు 580కి పైగా మార్కులు సాధించారు. అదేవిధంగా 232మంది విద్యార్థులు 550కి పైగా మార్కులు సాధించారు (మొత్తం విద్యార్థులలో 49.3శాతం), 359 మంది విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించారు (మొత్తం 470 మందిలో 76.4శాతం) ఉత్తీర్ణులయ్యారు. ప్రతి ఇద్దరు విద్యార్థుల్లో ఒకరు 550కి పైగా మార్కులు సాధించిన ఘనత ఈ మూడు క్యాంపస్‌లకు దక్కడం విశేషమే అని చాటి చెప్పొచ్చు.




**సగటు మార్కుల వివరాలు :** సీఓఎస్ రెసిడెన్షియల్ స్కూల్ (విద్యార్థులు 241) సగటు మార్కులు 546గా, గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్ (విద్యార్థులు 178) సగటు మార్కులు 526.2గా, బాయ్స్ రెసిడెన్షియల్ స్కూల్ (విద్యార్థులు 51) సగటు మార్కులు 466.3గా ఉన్నారు. నెల్లూరు సీఓఎస్, గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూళ్లు 100శాతం పాస్ రేటు నమోదు చేయడం గర్వకారణం. ఈ విజయాలను పురస్కరించుకొని నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం ఏజీఎం శ్రీనివాసులు రెడ్డి, రవివర్మ, డిఎన్ రాయుడు, ప్రిన్సిపల్స్ నాగమణి, కిరణ్, మధుసూదన్ రెడ్డి, ఆర్ అండ్ డి విభాగం రాజేష్, కోఆర్డినేటర్ రాఘవేంద్రరావు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థుల శ్రమను ప్రశంసిస్తూ, వారి విజయానికి శుభాకాంక్షలు తెలిపారు. తల్లిదండ్రులు, టీచర్లు, మరియు యాజమాన్యం అందరి భాగస్వామ్యంతో సాధించిన ఈ ఫలితాలు నారాయణ విద్యా ధ్యేయాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

## జోరుగా బెల్ట్ షాప్ దందా

▸ గుట్టు చప్పుడు కాకుండా తనిఖీలు !

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలో బెల్ట్ షాపుల మద్యం దందా జోరుగా సాగుతోంది. అక్రమ మద్యం వ్యాపారం, బెల్ట్ షాపులపై నిఘా పెట్టాల్సిన అధికారులు, సిబ్బంది లోపాయికారీగా బెల్ట్ షాపుల నిర్వాహకులతో సంబంధాలు పెట్టుకున్నారో ఏమో కానీ.. దీంతో బెల్ట్‌షాపుల నిర్వాహకుల వ్యవహారం మూడు పుల్లులు, ఆరు క్వార్టర్‌లుగా మారింది. ఫలితంగా బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పెరిగిపోయాయి. బెల్ట్‌షాపుల నిర్వాహకుల నుంచి అధికారులు, సిబ్బంది నెలవారీ మామూళ్ళు తీసుకుం టున్నారన్న విమర్శలు వినవస్తున్నాయి. అధికారులు బెల్ట్ షాపులకు ముకుతాడు వేస్తారా లేదా తామే ముకుతాడు వేసుకుని చోద్యం చూస్తూ ఉంటారా అని జనం గుసగుసలాడుకుంటున్నారు. సైదాపురంలో వైన్ షాప్ లో పక్కనే అనుమతులు లేకుండానే ఓ రూము వైన్ షాపు ప్రభుత్వం ఇచ్చిన నిబంధనల ప్రకారం ఉదయం 10 గంటల నుండి రాత్రి 10:00 గంటల వరకు ఉన్నప్పటికీ వైన్ షాప్ టైం ముగియగానే వైన్ షాప్ పక్కనే ఉన్న అనుమతి లేని రూంలో మద్యం నుంచి బెల్ట్ దందా రాత్రి 10 గంటల పై నుండి ఉదయం 10 గంటల వరకు కొనసాగించడం గమనార్ధం. శనివారం ఉదయం ఎక్స్ఛేంజ్ అధికారులు దాడులు నిర్వహించగా వైన్ షాప్ పక్కనే ఉన్నటువంటి బెల్ట్ షాపులను గుట్టు చొప్పుడు లేకుండా తనిఖీలు నిర్వహించి వెళ్లడం జరిగింది. ఈ తనిఖీల్లో ఎంతవరకు బెల్ట్ మద్యం పట్టుకున్నారు అన్న విషయంపై కనీసం సమాచారం ఏమి ఇవ్వని ఎక్సైజ్ అధికారులు పై విషయంపై గుట్టు చప్పుడు లేకుండా తనికిలు చేయడంపై ప్రజలులో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# విద్యతో ఉజ్వలభవిష్యత్తు, రాణింపు తథ్యం




- ప్రతిభా విద్యార్థులకు నగదుపారితోషికాలు
- సంతృప్తికోసమే సేవలు
- రాజకీయ ఆలోచన నిల్
- నిత్యాన్నదాత కంచి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విద్యతో ఉజ్వల భవిష్యత్తు, ఉద్యోగం, ఉపాధి, సమాజంలో గుర్తింపు, రాణింపు, సామాజికసేవకు అవకాశం తదితరాలు తథ్యమని, విద్యార్థులను ప్రోత్సహించడం ఎంతో సంతృప్తికరంగా ఉందని ఆత్మకూరులో నిత్యాన్నదాత, సామాజిక ఆత్మబంధుగా పేరుగాంచిన శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి పేర్కొన్నారు. శని వారం ఆత్మకూరు పట్టణంలోని శ్రీ శ్రీదేవి, భూదేవి సమేత అలఘునాధస్వామి ఆలయ కళ్యాణమండపంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో టెన్త్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదుపారితోషికాల కార్యక్రమం ఆయన ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ తరపున ఆత్మకూరు టౌన్, మండలం, అనంతసాగరం, చేజర్ల మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రవేటు పాఠ శాలల్లో టోన్త్‌లో అధికమార్కులు సాధించిన 34మంది విద్యార్థులకు మండల, పాఠశాల స్థాయిలో ఎంపికచేసి నగదు పారితోషికాలను దాదాపు 4లక్షల రూపాయలను పరమేశ్వరరెడ్డి అందజేశారు. ప్రథమస్థాయి పొందిన వారికి 25వేలు, ద్వితియస్థాయివారికి 15వేలు, తృతియ స్థానం పొందినవారికి 10వేల రూపాయలవంతున ఆయన తమ ట్రస్ట్ ద్వారా సమకూర్చి పంపిణీ చేశారు. ఈసందర్భంగా పరమేశ్వరరెడ్డి ప్రసంగిస్తూ తాను ఆత్మకూరు ప్రాంతంలో రోజూ వందలాదిమందికి నిత్యాన్నదానం, మృతుల కుటుంబాలకు 10వేలవంతున సాయం, చలివేంద్రల ఏర్పాటు, శవయాత్రావాహనం, శవశీతలపేటికలు, అనాధ పిల్లలకు చేయూత, విద్యార్థులకు అవసరాలు తీర్చడం తదితర సామాజిక సేవలను తనవంతుగా అందిస్తూ ఎంతో సంతృప్తి చెందుతున్నానని, దాంతోపాటు ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రోత్సహించేలా నగదు పారితోషికాలను అందజేస్తున్నానని పేర్కొంటూ తన సేవల వెనుక ఎలాంటి స్వార్ధం, రాజకీయ ప్రయోజనం లేనేలేవని, కేవలం సంతృప్తికోసమేనని కంచి స్పష్టం చేశారు. విద్యార్థులు నాణ్యమైన ఆధునిక సాంకేతికపరమైన విద్య పొందితే తద్వారా మంచి స్థితికి చేరుకోగలరన్నారు. నైతికవిలువలతో కూడిన, క్రమశిక్షణతో కూడిన, దేశభక్తి కలిగిన విధంగా పట్టుదలగా శ్రద్ధాసక్తులతో విద్యాభ్యాసం గావించాలని, వారిలో ఉత్సాహం పెంచేందుకు తనవంతుగా ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేస్తున్నానని ఆయన వివరించారు. తాను తెలంగాణాలోని హైదరాబాదులో వ్యాపారాలు సాగిస్తూ నాలుగు దశాబ్దాలుగా అక్కడే ఉంటూ తన జన్మభూమికి సేవలందించాలన్న సంకల్పంతో గత రెండేళ్ళుగా ఈప్రాంతంలో సామాజిక సేవలను అన్ని వర్గాలకు అందిస్తున్నాని కంచి వెల్లడించారు. తాను చేపట్టిన సేవా కార్యక్రమాలు స్థానిక తెలుగుభారతిసేవాసమితి, వివిద ఉపాధ్యాయ, ప్రజాసంఘాల వారి సమిష్టి సంపూర్ణసహకారంతో విజయవంతంగా ప్రజలకు సేవలందించగలుగుతున్నానని, సేవచేయడం దైవసంకల్పంగా భావిస్తుంటానని, ఈ సేవలతో తాను పొందే సంతృప్తి అనూహ్యమని ఆయన తెలిపారు. భవిష్యత్తులో కూడా నిస్వార్థంగా తమ ట్రస్ట్ ద్వారా సామాజికసేవలను కొనసాగిస్తానని, విద్యార్థులను ప్రోత్సహిస్తానని, విద్యార్థులకు అవసరమైన సాయమందిస్తానని పరమేశ్వరరెడ్డి అందరి కరతాళధ్వనుల మధ్య ప్రకటించారు. విద్యార్థులు కేవలం ఉద్యోగాలే అనుకోకుండా అన్నిరంగాల్లో రాణించాలని ఆయన కోరారు. ఈసందర్భంగా స్థానిక మహిళలు కోలాట ప్రదర్శనలు నిర్వహించగా అందరినీ విశేషంగా ఆకుట్టుకున్నాయి. తెలుగు భారతి సేవా సమితి అధ్యక్షుడు సోమవరపు సుబ్బరాయుడు, ట్రస్ట్ కార్యక్రమాల పర్యవేక్షకులు, రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ కె.వి.శేషారెడ్డి, పేరారెడ్డిపల్లి జెడ్పిహైస్కూల్ హెడ హెడ్మాస్టర్, జిల్లా ప్రభుత్వ ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘ అధ్యక్షుడు సోమవరపు భాస్కరరెడ్డి, అపుస్మా నాయకులు ఎస్.రామ్మోహన్‌రెడ్డి, టీసీవీ సుబ్బయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయుడు వెలిశెట్టి నారాయణ రావు, స్థానిక గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ కామేశ్వరి, ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు అల్లంపాటి సురేంద్రరెడ్డి, వెంగంపల్లి ఉన్నతపాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాసులు, ఉపాధ్యాయుడు శ్రీనివాసులురెడ్డి తదితరులు ప్రసంగిస్తూ కంచి పరమేశ్వరరెడ్డి చేస్తున్న సామాజిక సేవలను సుదీర్ఘంగా వివరించి ఆయనకు ధన్యవాదాలు పలుకుతూ ఆయన సేవానిరతిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుడుముల సుధాకర్ రెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షుడు నున్నా సంతోష్‌కుమార్, తెలుగు భారతి సేవా సమితి ప్రతినిధులు కలిశెట్టి రవీంద్రకుమార్, ఏ.గోవిందరెడ్డి, కొల్లా వెంకటేశ్వర్లు, ఏ.నారశింహారెడ్డి, జనవిజ్ఞానవేదిక అధ్యక్షుడు ఒంటేరు మల్లికార్జున, విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు సోమవరపు యానాదిరెడ్డి, ఉపాధ్యాయుడు పార్లపల్లి నాగరాజారావు, పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రతిభా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.









# వీడిన హత్య కేసు మిస్టరీ

- వారం లోపే ఛేదించిన పోలీసులు
- కూతురిని ప్రేమించాడు వద్దు అన్నందుకు షఫీ పాలిట యముడైన మస్తాన్
- హత్యలో 7మంది హంతకులు, కిడ్నాప్ చేసి దారుణంగా కొట్టి, కిరాతకంగా గొంతు కోసి చంపేశారు
- హత్య ఆలోచన మస్తాన్‌ది ఐతే సూత్ర దారిగా నడిపింది దాసరి క్రాంతి
- దాసరి క్రాంతి అరెస్ట్‌తో విస్తుపోయే నిజాలు వెలుగులోకి
- దాసరి క్రాంతి హ్యూమన్ రైట్స్ పేరిట దందాలు, రౌడీ ఇజం, బెదిరింపులు, బ్యాచ్‌లతో సెటిల్ మెంట్‌లు చేస్తున్నట్టు తెలిపిన డీఎస్పీ
- నిందితులు అందరూ 23 ఏళ్ల నుండి 27 ఏళ్ల లోపు వారే..
- అంతా నెల్లూరు జిల్లాకు చెందిన వారు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరుకు చెందిన కూల్ డ్రింక్ షాప్ యజమాని షేక్ షఫీ హత్యకేసును ఛేదించిన పోలీసులు.. కండలేరు డ్యాం పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశం నిర్వహించిన ఆత్మకూరు డీఎస్పీ వేణుగోపాల్ హత్య కేసు కు సంబంధించిన పూర్తి వివరాలు తెలియజేశారు. ఈ నెల 16వతేదిన రాపూరుకు చెందిన షేక్ షఫీ అనే 50 ఏళ్ల వయసు కలిగిన కూల్ డ్రింక్ షాపు యజమాని కండలేరు డ్యాం పోలీసు లిమిట్స్‌లోని తాతిపల్లి గ్రామ సమీపంలో మృతి చెంది ఉండడాన్ని గమనించిన స్థానికుల సమాచారం మేరకు షేక్ షఫీ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఈ కేసులో ప్రధాన నిందితుడు సంగ్రపల్లి మస్తాన్ మృతుడు షేక్ షఫీ కుమార్తెను ప్రేమిస్తున్నట్టు ఈ విషయం నచ్చని షఫీ తన కుమార్తెకు సమీప బంధువులకు ఇచ్చి పెళ్లి చేసేందుకు నిర్ణయించగా అప్పటినుండి యువతి మస్తాన్‌తో దూరంగా ఉండడంతో తన ప్రేమకు షఫీ అడ్డుగా ఉన్నాడని కోపం పెంచుకున్న మస్తాన్ మరో ఆరు మంది సాయంతో షఫీ హత్యకు పథకం రచించి 16వ తేదీ ఓ కారును అద్దెకు తీసుకొని మిగిలిన నింగితులతో కలిసి షఫీ కోసం మాట వేసి కూల్ డ్రింక్ షాపు మూసి ఇంటికి బయలుదేరిన షఫీని అడ్డగించి బలవంతంగా కారులో కిడ్నాప్ చేసి దారుణంగా కొడుతూ రాపూరు సమీపంలోని తాతిపల్లి గ్రామ శివారులో నిర్మానుష్య ప్రదేశంలో షఫీని కారులో నుండి బయటకు తోసి కత్తితో అత్యంత కిరాతకంగా గొంతు కోసి బండరాయితో తలపై మోది హత్యచేసి పారిపోగా నిందితులను అందర్నీ అరెస్ట చేసినట్టు, నిందితులు వాడిన కారును హత్యకు ఉపయోగించిన మారణాయుధాలు స్వాధీనం చేసుకున్నట్టు ఈ కేసులో నిందితులను అరెస్ట చేయడంలో రాపూర్ సిఐ, ఆత్మకూరు సీఐ, సంగం సీఐ కండలేరు, సైదాపురం ఎస్ఐలు ప్రతిభ చూపినట్టు డీఎస్పీ తెలియజేశారు.

**నిందితుల వివరాలు :** 1.సంగ్రపల్లి మస్తాన్ తండ్రి పెద్ద మస్తాన్, వయస్సు 23వత్సరాలు, రాపూర్ గ్రామం. 2.దాసరి క్రాంతి తండ్రి వెంకటరామయ్య, వయస్సు 28, అశోక్ నగర్, గూడూరు. 3.సుదర్శన్ సన్నీఏ సన్నీ తండ్రి యందియ్య వయస్సు 26 సంవత్సరాలు, పొట్టేపాలెం నెల్లూరు రూరల్. 4.మొగిలిగుంట్ల రాజశేఖర్ తండ్రి కొటేశ్వరరావు, వయస్సు 27 సంవత్సరాలు, కుత్రిగుంకు, బోగోలు మండలం. 5.తలారి సాయిప్రకాష్ (ప్రకాశ్) తండ్రి ముత్యాలయ్య, వయస్సు 27 సంవత్సరాలు, తిప్పగుంటపాలెం, చిల్లకూరు మండల, తిరుపతి జిల్లా. 6.మలపాటి వెంకటసాయి (చింటూ) తండ్రి విదాశివయ్య, వయస్సు 23 సంవత్సరాలు, నవాని, పూరాణి గ్రామం, కల్లూరు మండలం. చదువు: కృష్ణ చైతన్య కాలేజీలో డిగ్రీ చదువుతున్నాడు నెల్లూరు, 7.అలపాకుర తారుణ్ (తారున్) తండ్రి వాసులు, వయస్సు 25 సంవత్సరాలు, నివాసకవల్లి గ్రామం, విడవలూరు మండలం ప్రస్తుత శివగిరి కాలనీ, ములపేట, నెల్లూరు నివసిస్తున్నాడు.

## వేంకటేశ్వర స్వామి పల్లకి సేవ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మాగుంట లేఔట్ నందు వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం రోజున దేవస్థానంలో శ్రీవారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. ఈ పల్లకి సేవకి భక్తులు భారీగా తరలివచ్చారు. ఊరేగింపు అనంతరం భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదములు అందించారు.

## జనసేన సభ్యత్వం తీసుకున్న వారికి రూ.5లక్షల బీమా

**సత్యవేడు, మేజర్‌న్యూస్ :** వరదయ్యపాలెం మండలంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి తడ శ్రీనివాసులు ఆధ్వ ర్యంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం. వరదయ్యపాలెం మండలంలో శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సత్యవే నియోజవర్గం లో సభ్యత్వ నమోదు చేపట్టి నట్లు తెలి పారు జనసేన పార్టీ మరింత బలోపేతం అయ్యేందుకు మరియు పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు వాళ్ళ కుటుంబ సభ్యులకు భరోసా ఇస్తుంది క్రియా శీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం ఎంతగానో దోహద పడుతుందన్నారు. ఈ అవకాశాన్ని జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు,వీర మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకుంటే సభ్యులకు మేలు జరుగుతుందన్నారు. ఏపార్టీలో లేని విధంగా రూ.5లక్షల బీమా, 50వేల మెడికల్ ఇన్సూరెన్స్ పార్టీ అధిష్టానం అందిస్తుందన్నారు. కావున జనసేన కార్యకర్తలు సభ్యత్వ చేసుకుంటూ అందరి దగ్గర చేపిస్తూ పార్టీని బలోపేతం చేసేదిగా అందరూ కలిసి ముందుకు అడుగులు వేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి విజయ్ కుమార్ వెల్లూరు చిరంజీవి, శ్రీధర్,రెడ్డి శేఖర్, దొడ్డి శేఖర్, శిరీష, జనార్ధన్, లోహిత్, శ్రీను, దమ్ము, సాయి, హరి, హేమభూషణ్ పాల్గొన్నారు.

## 5వ డివిజన్‌లో పర్యటించిన హెల్త్ ఆఫీసర్




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా శనివారం 5వ డివిజనులో పారిశుద్ధ్య పర్యవేక్షణ చేశారు. పారిశుద్ధ్య కార్మికుల హాజరు పట్టికను పరీక్షించారు. వార్డులోని బ్లాక్ స్పాట్స్ జీవీపీ పాయింట్స్ ను పరిశీలించారు. మొత్తం రెండు బ్లాక్ స్పాట్ వుండగా తులసి కోటను పెట్టి వాటిని గ్రీన్ స్పాట్స్‌గా సెక్రెటరీస్ మార్చినారు. ఇలాగే మిగిలిన వార్డులలో కూడా ప్రత్యేక ప్రణాళికలతో ఎక్కడ కూడా చెత్త వేయకుండా మున్సిపల్ వాహనాలకు మాత్రమే ఇచ్చే విధంగా చర్యలు చేపడతామని తెలియచేశారు. వార్డులో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య కార్మికుల కాలువ పూడికతీతను పరిశీలించారు. పూడికతీత కార్యక్రమం చేపట్టి ఒక వారం కాగా ఇంకొక వారంలో వార్డు మొత్తంలో కాలువల పూడికతీత చేయించాలని సూచించారు. ప్రతిరోజు వార్డులోని సెక్రటరీలు వార్డు మొత్తం తిరిగి అక్కడ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా సూచనలు ఇచ్చారు.

## నేడు ముత్యాలమ్మ పుష్పపల్లకి ఊరేగింపు



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్ :** ముత్యాలమ్మ అమ్మవారి జాతరలో భాగంగా ఆదివారం రొంపిచెర్ల పురవీధులలో ముత్యాలమ్మ అమ్మవారి పుష్పపల్లకి బ్యాండు మేళాలతో ఊరేగింపు జరగనుంది. తెల్లవారుజామున 4 గంటలకు అమ్మవారికి 101 బిందెల పసుపు నీళ్లతో జలాభిషేకం చేయనున్నారు. అలాగే పంచామృతాలతో మహాభిషేకం వివిధ రకాల పుష్పాలతో మాలలతో ప్రత్యేక అలంకరణ చేసి మంగళ హారతిని ఇస్తారు. సాయంత్రం 6 గంటల నుంచి కేరళ డ్రమ్స్, వాయిద్యాలతో రొంపిచెర్ల పురవీధులలో పుష్ప పల్లకిలో ముత్యాలమ్మ అమ్మవారిని ఊరేగించనున్నారు. ఈ కార్యక్రమాలను ప్రజలు, భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ అర్చకులు గుణశేఖర్ కోరారు. జాతర అనంతరం అమ్మవారి చీరలు, రవికలు వేలం వేస్తామని తెలిపారు. కావాల్సిన భక్తులు వేలంపాటలో పాల్గొని పొందాలని సూచించారు.

## సమాజ అవసరాన్ని తీర్చేదే సాహిత్యం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్ :** కాలానుగుణంగా సమాజానికి ఏమీ అవసరమో దాన్ని సాహిత్యం తీర్చుతుందని కథ, నవల, నాటక రచయిత డాక్టర్ విఆర్ రాసాని అన్నారు. శనివారం తిరుపతిలోని స్థానిక యూత్ హాస్టల్లో అనంతపురం జిల్లా వాసి డాక్టర్ బి నాగ శేషు రచించిన ఏకుదారం పుస్తకా విష్కరణ జరిగింది. పుస్తకాన్ని ప్రాచ్య పరిశోధన సంస్థ డైరెక్టర్ ఆచార్య పీసీ వెంకటేశ్వర్లు పుస్తకావిష్కరణ చేశారు. తొలి ప్రతిని రచయిత ఆర్‌సి.కృష్ణస్వామి రాజు అందుకున్నారు.సభకు ఈ తరం కవిత వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాసాని మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో బీరప్ప గురించి ఎవరికి తెలియదని చెప్పారు. పుస్తక ఆవిష్కరణ కర్త ఆచార్య పీసీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ నవలలో రచయిత నాడి స్పందన ఆద్యంతం కనిపిస్తోందని తెలిపారు.ఆత్మీయ అతిథి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వై.సుభాషిని మాట్లాడుతూ కులవృత్తిదారులు ప్రపంచీకరణలో కొట్టుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో ఆత్మీయ అతిథి బొమ్మిశెట్టి రమేష్ మాట్లాడుతూ జీవితంలో కష్టాలు ఎదురైనప్పుడు ఆత్మ పరివర్తన, ఆత్మహత్య అను రెండు మార్గాలు ఉంటాయని వాటిలో రచయిత ఆత్మ పరివర్తన దిశగా వెళ్లి అత్యద్భుతంగా అభివృద్ధి చెందారని వివరించారు. పీలేరు డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ కే.శ్రీనివాసులు రెడ్డి పుస్తక సమీక్ష చేస్తూ స్థలం, కాలం, చలనం గురించి ఈ నవలలో స్పష్టంగా ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రచయితలు ఆకుల మల్లేశ్వరరావు, పేరూరు బాలసుబ్ర మణ్యం, మారిశెట్టి గోవిందు, డాక్టర్ యువశ్రీ, కొత్వాలు అమరేంద్ర, నాగార్జున శర్మ, పులివెందుల కొండారెడ్డి, పుస్తకం ముద్రణ కర్త మంజునాథ, సాహితీ మిత్రులు, తెలుగు భాష అభిమానులు, కవులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లోరైడ్ రక్కసికి పరిష్కారమే వీపీఆర్ అమృత ధార

● బుచ్చి, కొడవలూరు, విడవలూరు, మండలాల్లో వాటర్ ప్లాంట్లను ప్రారంభించిన వేమిరెడ్డి దంపతులు ● జిల్లాలో వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా 175కు పైగా వాటర్ ప్లాంట్లు ● పాత, కొత్త నాయకులు సమన్వయంతో పని చేయాలని సూచన ● ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** తాను రాజకీయాల్లోకి రాకముందు నుంచే విపిఆర్ ఫౌండేషన్ ద్వారా వీపీఆర్ అమృత ధార పేరిట వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసినట్లు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితో కలిసి బుచ్చిరెడ్డిపాలెం మండలం మునలపూడి, కొడవలూరు, విడవలూరు మండలంలోని ఊటుకూరు పల్లిపాళెం గ్రామాల్లో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్లను శనివారం ప్రారంభోత్సవం చేశారు. ఎంపీ, ఎమ్మెల్యే కలిసి తొలిసారిగా తమ గ్రామానికి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని వేమిరెడ్డి దంపతులకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మేళ తాళాలతో అపూర్వ స్వాగతం పలికారు. వాటర్ ప్లాంట్స్ ప్రారంభోత్సవం అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. 2017లో ఉదయగిరి ప్రాంతంలో ఫ్లోరైడ్ నీళ్లు తాగి కిడ్నీ వ్యాధులు బారిన పడుతున్న వారిని చూసి చలించిపోయి సురక్షిత తాగునీరు అందించాలన్న లక్ష్యంతో వీపీఆర్ అమృత ధార అనే కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటివరకు నెల్లూరు జిల్లాలో 175కు పైగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు ఐదు నియోజకవర్గాలలో దివ్యాంగులకు ఉచితంగా ట్రై సైకిళ్లు అందజేశామని, ఎవరికైనా అవసరం ఉంటే నెల్లూరులోని తమ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారం సందర్భంగా తాగడానికి సురక్షిత నీళ్లు లేని ఎన్నో గ్రామాలు చూసానని, ఎన్నికలయ్యాక వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానన్న నాటి హామీ అమలు చేస్తున్నానన్నారు. బుచ్చి మండలం మునలపూడి గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు స్థలమిచ్చిన దాత, పాత్రికేయుడు మురళిని ఆమె అభినందించారు. పాత్రికేయులు విమర్శలే కాకుండా ప్రజా సమస్యల పట్ల కూడా స్పందించాలన్నారు. ఇటీవల టిడిపి అధ్యక్షులుగా నియమితులైన నాయకులతో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆమె కార్యకర్తలకు సూచించారు. అమృతధార వాటర్ ప్లాంట్ల నిర్వహణ విపిఆర్ ఫౌండేషన్ చూసుకుంటుందన్నారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోరారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. సచివాలయ సిబ్బంది గ్రామాల్లో అర్హులను గుర్తించి పెన్షన్, రేషన్ కార్డుల దరఖాస్తుల విషయంలో చొరవ తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమాల్లో బుచ్చి ఎంపీపీ మన్నేపల్లి శ్రీనివాసరావు, మునలపూడి సర్పంచ్ వెంకటరమణారెడ్డి, ఎంపీడీవో శ్రీహరి, తాసిల్దార్ అంబటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, బుచ్చి టీడీపీ రూరల్ మండల అధ్యక్షులు బెజవాడ జగదీష్, బుచ్చి మండల టిడిపి గౌరవాధ్యక్షులు టంగుటూరి మల్లారెడ్డి, టిడిపి నాయకులు బత్తుల హరికృష్ణ, సురా శ్రీనివాసులరెడ్డి, కొడవలూరు మండల అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, తహసీల్దారు స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీవో సూర్యకుమారి, విడవలూరు మండల టీడీపీ అధ్యక్షులు శ్రీహరి రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, పూండ్ల అచ్యుత్ రెడ్డి, ఆవుల వాసు, అడపాల శ్రీధర్ రెడ్డి, పాశం శ్రీహరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక శాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చాం : మంత్రి నారాయణ



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ అనుమతుల కోసం అధికారులు, నాయకులు చుట్టూ తిరిగే పరిస్థితుల నుండి నేరుగా దరఖాస్తుదారుని ఇంటి వద్ద అనుమతులు మంజూరు చేసే విధానాన్ని తీసుకువస్తున్నట్లుగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. శనివారం నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న టౌన్ ప్లానింగ్ అనుమతులపై టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత తదితరులతో కలసి మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బంది కలగని రీతిలో పురపాలక శాఖలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామన్నారు. లే అవుట్ అనుమతులు, బిల్డింగ్ అనుమతులు తదితర మున్సిపల్ అనుమతుల కోసం ప్రజలను ఇబ్బంది పెట్టకుండా చేయడమే ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యతయని అన్నారు. గతంలో అనుమతుల కోసం ఆన్లైన్ విధానాన్ని తీసుకొచ్చిన ఘనత తమదేనన్నారు. అవసరమైన అన్ని డాక్యుమెంట్స్ అందించిన దరఖాస్తుదారులకు 72 గంటల్లో అనుమతులు మంజూరు చేయాలన్నారు. అవసరమైన పత్రాలు సమర్పించని దరఖాస్తుదారులకు ప్రత్యేక కమిటీలు నేరుగా వారి ఇళ్ల వద్దకే వెళ్లి పరిశీలించి అక్కడికక్కడే అనుమతులు మంజూరు చేసే విధానాన్ని తీసుకువస్తామన్నారు. ఇందు కోసం నెల్లూరు నుండే ప్రారంభించి రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీలకు విస్తరిస్తామన్నారు. గత సంవత్సరకాలంగా పురపాలక శాఖలో అనేక సంస్కరణలను తీసుకువచ్చి పలు నిబంధనలను సడలించామని, అవసరమైతే మరిన్ని సంస్కరణలను తెస్తామన్నారు. మున్సిపల్ అనుమతుల కోసం అధికారులు, నాయకులు చుట్టూ తిరిగాలనే అపోహలను పోగొట్టాలని కోరారు. నెల్లూరు నగర పాలక సంస్థలో అనుమతుల గురించి వివరిస్తూ టౌన్ ప్లానింగ్‌లో అందిన దరఖాస్తుల్లో 25శాతం మందికి 3 రోజుల్లోను, 67శాతం మందికి 10 రోజుల్లోను అనుమతులు మంజూరు చేశామన్నారు. మిగిలిన వాటిలో సరైన పత్రాలు అందించిన తదుపరి మంజూరు చేస్తామని వివరించారు. రాష్ట్ర టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ ఇతర అధికారులు స్వయంగా ఆయా దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయటం అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర టౌన్ ప్లానింగ్ అడిషనల్ డైరెక్టర్లు వరప్రసాద్, శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ నందన్, చీఫ్ సిటీ ప్లానర్ హిమబిందు, తదితరులు పాల్గొన్నారు.



## మూలస్థానేశ్వరుని సన్నిధిలో ప్రదోషకాల అభిషేకం

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ములాపేటలో వేంచేసియున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం త్రయోదశి పర్వదినం పురస్కరించుకొని ఆలయంలో శ్రీ మూలస్థానేశ్వర స్వామికి, స్వామికి అభిముఖంగా ఉన్న నందిస్వరునికి విశేషంగా అభిషేకాలు నిర్వహించారు. ఈ వేడుకను చూడడానికి భక్తులు విశేషంగా తరలి వచ్చారు. అనంతరం రాత్రి నంది మీద స్వామి అమ్మవార్ల పల్లకి సేవ జరిపారు. ఈ వేడుకలు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి, ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## వీరాంజనేయ స్వామికి పల్లకి సేవ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు గ్రామపంచాయతీ ఆరాధ్య దైవం వీరాంజనేయ స్వామి జయంత్యుత్స మహొూత్సవాల్లో శనివారం వీరాంజనేయ స్వామికి చూడముచ్చటగా ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నిత్య పూజలు, తమాల పత్ర సేవ, మేళకచ్చేరి, సహస్రనామ పూజ, భజన, పల్లకి సేవ కార్యక్రమాలు చేసి వచ్చిన ఆంజనేయస్వామి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు జరిగినాయి. దేవస్థానం కమిటీ తగు జాగ్రత్తలు తీసుకుంది.

## హనుమ జయంతి ఉత్సవాల ఊరేగింపు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలో వేంచేసియున్న శ్రీ పాండు రంగ స్వామి ఆలయ మందు వెలసి యున్న శ్రీ అభయాంజనేయ స్వామి వారికి హనుమ జయంతి సందర్భంగా మే 21వ తేది బుధవారం నుండి మే 24వ తేది వరకు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. చివరి రోజు శనివారం రాత్రి పేటలో ఊరేగింపును తప్పెట్లు, బాణాసంచి, కోలాట నృత్యాలు, మంగళ వాయిద్యాలతో ఘనంగా నిర్వహించారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో భక్తులు అశేషంగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారని కార్యక్రమం నిర్వహిస్తున్న ఇసనాకుల మల్లికార్జున్ తెలిపారు. భక్తులకు ఆలయం వద్ద తీర్థ ప్రసాదాలు అందించారు.

## సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన మంత్రి ఆనం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం కావలియడవల్లి గ్రామానికి చెందిన నాగినేని రామారావు అనే వ్యక్తికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఆరోగ్యం సరగా లేకపోవడంతో గ్రామ టీడీపీ నాయకుడు ఏలూరి మాలాద్రి నాయుడు కి తెలియజేయడంతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ద్వారా రూ. 2.55లక్షల రూపాయలు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు ఆనం రామనారాయణ రెడ్డి చేతుల మీదుగా చెక్కును అందజేశారు. సీఎం సహాయ నిధి ద్వారా చెక్కును అందజేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఏలూరు మాల్యాద్రి నాయుడు బాధితుడు నాగినేని రామారావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారి గ్రామోత్సవం



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** తోటపల్లి గూడూరు మండలం కోడూరు గ్రామంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి గ్రామోత్సవం భక్తులను విశేషంగా ఆకర్షించింది. మొదట రావి చెట్టుకు వేప చెట్టుకు కళ్యాణోత్సవం నిర్వహించారు. అమ్మవారికి పూలంగి సేవ కుంకుమ పూజ మంగళహారతి మహా నైవేద్యం నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీ మహాలక్ష్మి అమ్మవారి గ్రామోత్సవం మేళతాళాలతో గుంతకల్ బ్యాండ్ నాదస్వర కచేరి కోలాటం విశేష పూల అలంకరణతో 101 దివిటీల నడుమ సింహ వాహనంపై బాణాసంచా సందడి మధ్య నిర్వహించిన అమ్మవారి ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. దూర ప్రాంతాల నుంచి బంధుమిత్రులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించి గ్రామ ఉత్సవంలో పాల్గొన్నారు.